RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 230 బుధవారం, సెప్టెంబర్ 02, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

### కేసీఆర్ కోసం మూడేళ్లలో కోట్లరూపాయల ఖర్చు..

## సీఎం రేవంత్ కొత్త రాజకీయం!

**హైదరాబాద్, సెప్టెంబర్ 1 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యర్థి పార్టీ ని టార్గెట్ చేయటానికి కొత్త ప్లాన్ చేశారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను టార్గెట్ చెయ్యాలని, నిరసనలకు బీఆర్ఎస్ పిలుపునిచ్చిన క్రమంలో ఆయన బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎంను టార్గెట్ చేశారు. కేసీఆర్ ప్రజా సమస్యల కోసం పని చేయకపోతే ప్రతిపక్ష నేత ఎలా అవుతారని టార్గెట్ చేసిన రేవంత్ రెడ్డి కేసీఆర్ రిజైన్ చెయ్యాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ గత వెయ్యి రోజుల్లో ఏం చేశారు? సీఎం రేవంత్ విమర్శలు

తాజాగా అంబర్‌పేటలో మూసీ నదిపై రూ.52 కోట్లతో నిర్మించిన కొత్త వంతెనను ప్రారంభించారు. ఆ తర్వాత అక్కడే జరిగిన ప్రజా సభలో బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు.ఒక ఉద్యోగి ఏడాది పని



చేయకపోతే తొలగిస్తారు. కానీ కేసీఆర్ గత వెయ్యి రోజుల్లో జీతం, భద్రత, వాహనాల కోసం ప్రభుత్వం నుంచి కోట్లు తీసుకున్నారు.మూడేళ్ళలో కేసీఆర్ తీసుకున్న జీతం, భద్రతకు అయిన ఖర్చుల లెక్క చెప్పిన సీఎంఈ మూడేళ్ళలో కేసీఆర్ ఒక కోటి 84 లక్షల, 40 వేలు జీతంగా తీసుకున్నారని, వాహనాలు భద్రతా సిబ్బంది కోసం ప్రభుత్వం ఇప్పటివరకు 22 కోట్ల 24 లక్షల 40 వేల రూపాయలు ఖర్చు చేసిందని అన్నారు. అయినా ఒక్క రోజు కూడా ప్రజల కోసం, రాష్ట్రం కోసం బయటకు రాలేదు. ఫామ్‌హౌస్‌కు పరిమి తమయ్యారు. వెంటనే రాజీనామా చేయాలి" అని సీఎం రేవంత్ రెడ్డి కేసీ ఆర్ ను టార్గెట్ చేశారు.కేసీఆర్ రాజీనామా చెయ్యాలన్న డిమాండ్ తో ర్యాలీలుకేసీఆర్ రాజీనామా డిమాండ్ తో కాంగ్రెస్ కార్యకర్తలు సెప్టెంబర్ 1 నుంచి 5 వరకు మండల, జిల్లా కేంద్ర దాల్లో ర్యాలీలు, నిరసనలు చేపట్టాలని, 6న హైదరాబాద్ ఇం దిరా పార్క్ వద్ద పెద్ద సభ నిర్వహించాలని పిలుపునిచ్చారు. 7 నుంచి మొదలయ్యే అసెంబ్లీ సమావేశాలకు రోజుల సవాలు విసిరారు.

### హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా

## తీర్చిదిద్దడమే లక్ష్యం

**: సీఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 1 :** హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి పోస్టు పెట్టారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లకు ఆసక్తి చూపిస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను యూనివర్సిటీ ఆఫ్ లండన్, నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనుందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తోందని చెప్పుకొచ్చారు. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, ఇంపీరియల్ కాలేజ్‌తో చర్చలు సానుకూలంగా జరిగాయని వివరించారు. వాదీూ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌తోనూ సానుకూల ఫలితాలు వచ్చాయని తెలిపారు.

### ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు

## జరుపుకోవాలి

**: పొన్నం ప్రభాకర్**




**హైదరాబాద్, సెప్టెంబర్ 1:** సెప్టెంబర్ 14 నుంచి జరిగే గణేశ్ ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రిగా సన్నాహక సమావేశం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉన్నతాధికారులు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితితో సమావేశం జరిగిందని.. ఉత్సవాలు ప్రశాంతంగా జరగడంపై చర్చించినట్లు చెప్పారు. సామూహిక ఉత్సవాలు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గణేశ్ మండపాల నిర్వహణ, శానిటేషన్, భద్రత, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటుపై చర్చించామన్నారు. భక్తులకు మొక్కల పంపిణీ చేయాలని, చేనేత కండువాలు వాడాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితిని కోరామన్నారు.మట్టి వినాయకులను వాడి... పర్యావరణాన్ని కాపాడాలని మంత్రి పిలుపునిచ్చారు. బోనాల ఉత్సవాల సమయంలో మంచి వర్షాలు కురవాలని అన్ని ఆలయాల్లో పూజలు చేసినట్లు తెలిపారు. వినాయక మండపాల్లో ఎల్‌నినో కష్టాల నుంచి గట్టెక్కించి.. మంచి వర్షాలు కురవాలని పూజలు చేయాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సూచించామన్నారు.

### ఎంపీ ల్యాడ్స్ నిధులపై

## అసత్య ప్రచారం చేయొద్దు

**: బండి సంజయ్**

**కరీంనగర్:** ఎంపీ ల్యాడ్స్ నిధుల వినియోగంపై ఎంపవర్డ్ ఇండియన్ సంస్థ విడుదల చేసిన నివేదికపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా కేటాయిస్తున్న ఎంపీ ల్యాడ్స్ నిధులను వినియోగించుకోవడంలో పార్లమెంట్ సభ్యులు పూర్తిగా వెనుకబడ్డారన్న ఆ సంస్థ నివేదిక సత్యదూరమని బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఎంపీ ల్యాడ్స్ కింద పంపిన ప్రతిపాదనలకు



సంబంధించి పనుల పురోగతి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ఎంపీలపై అభాండాలు వేయడం సరికాదని పేర్కొన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంపీ ల్యాడ్స్ కింద రూ.17.50 కోట్లు కేటాయించగా.. అందులో ఇప్పటికే రూ.16.47 కోట్లు విని యోగించామని ఆయన స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన వివరాలను గణాంకాలతో సహా బండి సంజయ్ మీడియాకు వివరించారు.'కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి గత మూడేళ్లలో కమ్యూనిటీ హాళ్లు, బోర్‌వెల్స్, హైమాస్ట్ లైట్లు, సీసీ రోడ్ల నిర్మాణాల కోసం స్థానిక ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు 627 ప్రతిపాదనలు కలెక్టర్‌కు పంపాం.

## కాంగ్రెస్‌లో హైడ్రామా..

### కొండా సురేఖ ఢిల్లీ పర్యటన వెనుక అసలు కారణమిదేనా..?

**హైదరాబాద్, సెప్టెంబర్ 1 :** తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై జోరుగా ప్రచారం జరుగుతోంది. మంత్రివర్గంలో మార్పులు, చేర్పులపై కాంగ్రెస్ హై కమాండ్ దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో నామినేటెడ్ పదవుల భర్తీపై కూడా కాంగ్రెస్ హై కమాండ్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే తెలంగాణ కాంగ్రెస్ కీలక నేతలు వరుసగా ఈరోజు (మంగళవారం) ఢిల్లీ బాట పట్టారు. ఈ నేపథ్యంలోనే ఢిల్లీకి మంత్రి కొండా సురేఖ చేరుకున్నారు. సురేఖతో పాటు ఢిల్లీకి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా వెళ్లారు. మంత్రి పదవి నుంచి తప్పిస్తారా..?అయితే, మంత్రి కొండా సురేఖ కూతురు సుస్మిత ఇటీవల ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్ హై కమాండ్ ఈ వ్యాఖ్యలపై సీరియస్ అయింది. ఈ



విషయంపై అధిష్ఠానం గరంగరంగా ఉంది. ఈ క్రమంలోనే సురేఖకు ఢిల్లీ నుంచి పిలుపురావడం ఉత్కంఠగా మారింది. ఆమెను మంత్రి పదవి నుంచి తప్పిస్తారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత మల్లికార్జునఖర్గే అపాయింట్‌మెంట్‌ను ఆమె కోరారు.అగ్రనేతలతో భేటీ కానున్న కొండా సురేఖ ..అలాగే, కాంగ్రెస్ అగ్రనేత కేసీ వేణుగోపాల్.. కొండా సురేఖకు అపాయింట్‌మెంట్ ఇచ్చినట్లు సమాచారం. ఇవాళ సాయంత్రం కేసీ వేణుగోపాల్‌తో పాటు తెలంగాణ కాంగ్రెస్ నేతలతో కీలక భేటీలో ఆమె పాల్గొననున్నట్లు తెలుస్తోంది. కొండా సురేఖను బర్తరఫ్ చేసే అంశంపైనే ప్రధానంగా ఈ చర్చ జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పర్యటనలో మంత్రి కొండా సురేఖ భవితవ్యంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఆమె మంత్రివర్గంలో కొనసాగుతారా..? లేదా అనే అంశంపై కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయంపై ఉత్కంఠ కొనసాగుతోంది. సురేఖ ఢిల్లీ పర్యటనపై తెలంగాణ రాజకీయాల్లోనూ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది.ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి..అలాగే, ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేరుకున్నారు. ఈరోజు సాయంత్రం అధిష్ఠానం పెద్దలతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ కానున్నారు.

## ఇన్వెస్ట్ తెలంగాణా..

### వార్ రూమ్ ఏర్పాటు.. బిగ్ ప్లాన్!



**హైదరాబాద్, సెప్టెంబర్ 1 :** తెలంగాణా ప్రభుత్వం తెలంగాణా రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించే పనిలో ఉంది. ఈ క్రమంలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించాలని తలపెట్టింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థలను తెలంగాణాలో పెట్టుబడులు పెట్టేలా ఆకర్షించే క్రమంలో డిసెంబర్ నెలలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనుంది. పారిశ్రామిక ప్రగతి సాధిస్తే రాష్ట్ర పురోగతి సాధ్యం అవుతుందని తెలంగాణా సర్కార్ భావిస్తోంది.ప్రజాభవన్‌లో వార్‌రూమ్ ఏర్పాటు చేసి రోజువారీ పురోగతి సమీక్షఈ క్రమంలో 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో డిసెంబరు 7, 8, 9 తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రజాభవన్‌లో వార్‌రూమ్ ఏర్పాటు చేసి రోజువారీ పురోగతిని సమీక్షించాలని, వివిధ శాఖల మధ్య సమన్వయం సాధించాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి సీనియర్ అధికారులను బాధ్యులుగా నియమించాలని చెప్పారు.తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలు ప్రపంచానికి చెప్పేలా ప్లాన్‌ఈమేరకు ప్రజాభవన్‌లో ఉన్నతా ధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## మోదీతో పుతిన్, జిన్‌పింగ్ భేటీ..

### ఎస్‌సీవో సదస్సులో అరుదైన భేటీ



**రష్యా :** కిర్గిస్తాన్‌లో జరుగుతున్న ఎస్‌సీవో సదస్సులో అరుదైన భేటీ జరిగింది. చాలా కాలం తర్వాత ప్రధాని మోదీతో రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ భేటీ అయ్యారు. ముగ్గురూ ఒకేసారి వేదికపై చేరి, ఒకరికొకరు కరచాలనం చేసుకున్నారు. ముగ్గురూ కొద్దిసేపు సంభాషిం చుకున్నారు. కిర్గిస్తాన్‌లోని బిష్కెక్‌లో 26వ ఎస్ సీవో సదస్సు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సదస్సులో వివిధ దేశాధినేతలు పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా మోదీ, పుతిన్, జిన్‌పింగ్ భేటీ కావడం ప్రాధాన్యం సంతరిం చుకుంది. ఈ నెలలోనే మోదీ, జిన్‌పింగ్ మరోసారి భేటీ కానుండటం విశేషం. ఈ నెల 12, 13 తేదీల్లో ఢిల్లీలో బ్రిక్స్ సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు జిన్‌పింగ్ హాజరుకానున్నారు. దీంతో మరోసారి మోదీ, జిన్‌పింగ్ భేటీ కావడం ఖాయం. ఈ పర్యటన సందర్భంగా ఇరువురు నేతల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరగనున్నాయి. ఇక, ఎస్‌సీవో సదస్సులో మోదీ మాట్లాడారు. పక్కనే ఉన్న పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ముందే తీవ్రవాదం గురించి మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు.తీవ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు తావులేదని మోదీ అన్నారు. తీవ్రవాదాన్ని అన్ని రూపాల్లో అణిచివేయాలని, తీవ్రవాదులకు నిధులు అందించడం, నియామకాలు చేపట్టడం, ఉగ్రవాదంవైపు ప్రజల్ని నడిపించడం వంటివి ఆపేయాలని సూచించారు. యుద్ధాలతో సమస్య పరిష్కారం కాదని, ద్వైపాక్షిక చర్చలు, రాయబారం వల్లే సమస్యలు పరిష్కారమవుతాయని మోదీ అన్నారు.

## మారుతున్నలెక్కల వేళ జగన్ బిగ్ డెసిషన్

### మారిన వ్యూహం, బెంగళూరుకు బై..!?

**అమరావతి:** మాజీ సీఎం జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయం వేళ కొత్త నిర్ణయాలకు సిద్ధం అయ్యారు. స్థానిక ఎన్నికలు ఇప్పుడు కూటమి- వైసీపీకి ప్రతిష్ఠాత్మకంగా మారుతున్నాయి. ఇదే సమయంలో వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకత్వం పైన కూటమి ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. దీంతో.. జగన్ అలర్ట్ అయ్యారు. ఈ ఎన్నికల నుంచే పూర్తిగా తన రూటు మార్పు చేయాలని డిసైడ్ అయ్యారు. ఈ మేరకు పార్టీ ముఖ్యులకు కీలక దిశా నిర్దేశం చేసారు.

ఏపీల రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. స్థానిక ఎన్నికలను కూటమి- వైసీపీ సెమీస్ గా భావిస్తున్నాయి. 2029 ఎన్నికలే లక్ష్యంగా ఇప్పటి నుంచే రెండు వైపులా వ్యూహాలను అమలు చేస్తున్నాయి. స్థానిక ఎన్నికల్లో ఏకపక్షంగా విజయం సాధించాలని కూటమి.. ఎలాగైనా గట్టి పోటీ ఇవ్వాలని వైసీపీ డిసైడ్ అయ్యాయి. ఎక్కడైనా ఏకగ్రీవం జరిగితే అక్కడ నియోజకవర్గ ఇంఛార్జ్ కు వచ్చే ఎన్నికల్లో సీటు ఇవ్వనని జగన్ తేల్చి చెప్పారు. కాగా.. కూటమి నేతలు వైసీపీని రాజకీయం గా అష్టదిగ్బంధనం చేసే విధంగా వ్యూహాలను సిద్ధం చేస్తున్నారు.



దీంతో... జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కూటమి పైనా ప్రజా వ్యతిరేకత ఉందని చెబుతూనే.. పార్టీ కేడర్ ను మరింత అప్రమత్తం చేస్తూ.. వారిలో అందుబాటులో ఉండాలని నిర్ణయించారు. ఈ మేరకు పార్టీలోని ముఖ్య నేతలకు కీలక దిశా నిర్దేశం చేసారు.మారిన వ్యూహం.. కొత్త నిర్ణయాలు2024 ఎన్నికల్లో ఓటమి తరువాత జగన్ వారంలో మూడు రోజులు తాడేపల్లిలో అందుబాటులో ఉంటున్నారు. మిగిలిన రోజులు బెంగళూరు వెళ్తున్నారు. గత 27 నెలల కాలంగా ఇదే విధంగా జగన్ వ్యవహరిస్తున్నారు. పరామర్శలు.. సమస్యల పైన స్పందించే సమయంలోనే జిల్లా యాత్ర లు చేస్తున్నారు. తాడేపల్లిలోనే పార్టీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. వచ్చే ఏడాది పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని డిసైడ్ అయ్యారు. అయితే, మారుతున్న పరిణామాలతో జగన్ తన ఆలోచన మార్చుకున్నట్లు పార్టీ నతేల సమాచారం. అందులో భాగంగా ఇక తాడేపల్లి లోనే అందు బాటులో ఉండాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. బెంగళూరు కు అప్పుడప్పుడు మినహా.. ప్రతీ వారం వెళ్లేది ఉండదని చెబుతున్నారు. ఎంపిక చేసిన నియోజకవర్గాలు.. జిల్లాల సమావేశాల నిర్వహణ షెడ్యూల్ ఖరారు చేస్తున్నారు. ఈ నెల 8న జగన్ పార్టీ కీలక నేతలతో సమావేశం కానున్నారు. ఆ భేటీలో దీనికి సంబంధించి పూర్తి కార్యాచరణ ఖరారు చేయనున్నారు.

# మా గ్రామాలకు రోడ్డు నిర్మించండి మహాప్రభో.

- ఎర్రగడ్డపల్లి నుంచి లక్ష్మీదేవిపల్లి వరకు పూర్తిగా దెబ్బతిన్న రోడ్డు
- రోడ్డుపై ప్రయాణం అంటే నరకమే అంటున్న వాహనాదారులు
- అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు చెప్పిన శూన్యమే
- ఎమ్మెల్యే స్పందించి నూతన రోడ్డు నిర్మించాలి..
- నారాయణపూర్ గ్రామ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి



**పరిగి, సెప్టెంబర్ 2 ( తెలంగాణ దైలి న్యూస్ ):** "మా గ్రామాలకు రోడ్డును నిర్మించండి మహాప్రభో..!" అంటూ వికారాబాద్ జిల్లా పరిగి మండలం నారాయణపూర్, లక్ష్మీదేవిపల్లి గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దెబ్బతిన్న రోడ్లతో తాము పడుతున్న ఇబ్బందులను వర్ణనాతీతంగా మారుతున్నాయని, తక్షణమే ప్రభుత్వం స్పందించి రోడ్డును పునరుద్ధరించాల ని గ్రామస్తులు కోరుతున్నారు. ?ఈ సందర్భంగా నారాయణపురం గ్రామ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాటల్లోనే వివరాలు ఇలా ఉన్నాయి. పరిగి మున్సిపల్ పరిధి లోని ఎర్రగడ్డపల్లి నుండి లక్ష్మీదేవిపల్లి గ్రామం వరకు ఉన్న ప్రధాన బీటీ రోడ్డు కాలక్రమేణా పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని సత్యనారాయణరెడ్డి తెలిపారు. రోడ్డుపై ఎక్కడ చూసినా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి, కంకర తేలి ప్రయాణించడానికి వీలులేకుండా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వేసిన రోడ్డు పూర్తిగా ధ్వంసమవడంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించడం అంటేనే ప్రజలు హడలిపోతున్నారని పేర్కొన్నారు.

**- నరకయాతన పడుతున్న ప్రయాణికులు..**

ఈ రోడ్డు గుండా రోజువారీ రాకపోకలు సాగించే పాఠశాల విద్యార్థులు, రైతులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ తెలిపారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు నడిపే ప్రయాణికులు నిత్యం ప్రమాపాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వర్షాకాలంలో గుంతలు నీటితో నిండిపోయి రోడ్డు ఏ ప్రాంతంలో ఉందో కూడా తెలియని దుస్థితి నెలకొంటోందని, అత్యవసర సమయాల్లో అంబులెన్సులు కూడా గ్రామానికి వచ్చే పరిస్థితి లేదని వాపోయారు.

**- ఈ రోడ్డుపై ప్రయాణం అంటే నరకమే - ఇరు గ్రామాల ప్రజలు**

లక్ష్మీదేవిపల్లి, నారాయణ పూర్ గ్రామల ప్రజలు పలువురు మాట్లాడుతూ... "ఈ రోడ్డుపై ప్రయాణం అంటేనే అదొక నరకమే అంటున్న వాహనాదారులు ప్రయాణికులు, రోడ్డు అధ్వాన్నంగా మారడం వల్ల ఆటోలు, ద్విచక్ర వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా అనారోగ్యంతో ఉన్న రోగులను, గర్భిణీలను ఆసుపత్రికి తరలించే సమయంలో ఈ గుంతల రోడ్డు వల్ల వారు మరింత నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం..**

రోడ్డు దుస్థితిపై స్థానిక అధికారులకు, ప్రజాప్రతినిధులకు అనేకసార్లు విన్నవించినా కనీస స్పందన లేదని సత్యనారాయణరెడ్డి విమర్శించారు. కేవలం హామీలతోనే కాలయాపన చేస్తున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సంబందిత శాఖల అధికారులు స్పందించి, తక్షణమే నిధులు మంజూరు చేసి నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామ ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# తాగునీటి సమస్య తీర్చాలంటూ రోడ్డెక్కిన తండా వాసులు



**పెద్దేముల్, సెప్టెంబర్ 2 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం కందనెల్లి తండాలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. గత పది రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తండా ప్రజలు తాండూర్--కోటిపల్లి--సంగారెడ్డి ప్రధాన రహదారిపై బైఠాయించి పెద్దఎత్తున నిరసన చేపట్టారు. ?గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యపై గ్రామపంచాయతీ సర్పంచ్, కార్యదర్శికి పలుమార్లు విన్నవించినప్పటికీ అధికారులలో ఎలాంటి స్పందన లేదని గ్రామస్తులు ఆరోపించారు. నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో మహిళలు, వృద్ధులు మైళ్ల దూరంలో ఉన్న దూర ప్రాంతాలకు వెళ్లి నీటిని బిందెలతో మోసుకురావాల్సిన దుస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సమస్య తీవ్రతను అధికారులకు తెలియజేసేందుకు, ఎమ్మెల్యే స్వయంగా వచ్చి సమస్యను పరిష్కరించాలని కోరుతూ తండావాసులు రోడ్డుపైనే నినాదాలు చేశారు. ఈ ఆందోళన కారణంగా తాండూర్--కోటిపల్లి--సంగారెడ్డి ప్రధాన రహదారిపై కొంతసేపు వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, తక్షణమే తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, కందనెల్లి తండాకు సక్రమంగా నీటి సరఫరా అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై నేడు బీఆర్ఎస్ ధర్నా

**- విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చిన - మాజీ మంత్రి**



**మహబూబ్ నగర్, సెప్టెంబర్ ( తెలంగాణ దైలి న్యూస్ ) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల పాలన పూర్తిగా విఫలమైందని, ఈ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని మాజీ మంత్రి, మహబూబ్ నగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన ఏడు రోజుల నిరసన కార్యక్రమంలో భాగంగా, బుధవారం ఉదయం పది గంటలకు స్థానిక అంబేద్కర్ చౌరస్తా తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నర్సు శిరీష హత్య అత్యంత దుర్మార్గం

- నిందితుడిని బహిరంగంగా ఉరితీయాలి..
- శిరీష హత్యపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా లవిచారణ జరపాలి..
- ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్.



**షాద్‌నగర్, సెప్టెంబర్ 2( తెలంగాణ దైలి న్యూస్ ) :** ప్రైమ్ కేర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న గిరిజన యువతి శిరీష దారుణ హత్య సమాజాన్ని కలచివేసిందని, నిందితుడిని బహిరంగంగా ఉరితీయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ కేసును వేగంగా, పారదర్శకంగా దర్యాప్తు చేసి బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని, ఆసుపత్రి యాజమాన్యంపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో అఘాయి త్యానికి గురైన ఇరవై ఒకే ఏళ్ల ఆదివాసీ యువతి వి.కె. శిరీష మృతి పట్ల ఎస్ఎఫ్ఐ షాద్‌నగర్ డివిజన్ కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఉన్నత చదువులు చదువుకుంటూ కుటుంబానికి ఆసరాగా నిలవాలని నగరానికి వచ్చిన గిరిజన బిడ్డకు ఇలాంటి ఘోరం జరగడం అత్యంత దుర్మార్గమని పేర్కొ న్నారు. పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ప్రకటించినప్పటికీ, విచారణలో పూర్తి పారదర్శకత ఉండాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యంపై, ఈ ఘాతుకంలో మరెవరి ప్రమేయం ఉందనే కోణంలో సమగ్ర విచారణ జరపాలని కోరారు.?శిరీష హత్యపై ప్రత్యేక న్యాయస్థానం ద్వారా తక్షణ విచారణ జరిపించి నిందితులకు కఠిన శిక్ష విధించాలని, ఉద్యోగినికి రక్షణ కల్పించడంలో విఫలమైన ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే భారీ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని, నగరాలకు వచ్చే శ్రామిక మహిళలు, నర్సులు, విద్యార్థినుల భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షులు అదిల్, చరణ్, వంశీ, రామ్ చరణ్, విష్ణు వర్ధన్, నబి పాల్గొన్నారు.

# ఒంటరి మహిళపై సర్పంచ్ వర్గం దాడి..

**- పింఛను రాకుండా అడ్డుకుంటున్నారంటూ ఆరోపించిన బాధిత మహిళా**

**- న్యాయం చేయమంటూ బాధితురాలి ఆవేదన..**



**దోమ, సెప్టెంబర్ ( తెలంగాణ దైలి న్యూస్ ) :** వికారాబాద్ జిల్లా దోమ మండలం దిర్సంపల్లి తండాకు చెందిన నేనావత్ కమ్లిబాయిపై అదే గ్రామానికి చెందిన సర్పంచ్ వర్గీయులు దాడికి పాల్పడి, ఒంటరి మహిళ పింఛన్ రాకుండా అడ్డుకుంటున్న ఘటనపై బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు.గత 15 సంవత్సరాలుగా భర్తకు దూరంగా ఉంటున్న కమ్లిబాయి, తన ఇద్దరు పిల్లలు లోకేష్ నాయక్, జ్యోతిలను పోషించుకోవడానికి హైదరాబాదులో కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. భర్త వేరే వివాహం చేసుకోవడంతో, జీవో నెంబర్ 27 ప్రకారం ఒంటరి మహిళ పింఛన్ కోసం ఆమె దరఖాస్తు చేసుకున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో తనకు ఓటు వేయలేదనే కక్షతో సర్పంచ్ భర్త ధర్మ, కమ్లిబాయిని తరచూ వేధింపులకు గురిచేస్తున్నట్లు బాధితురాలు తెలిపారు. తాను లొంగకపోతే పింఛన్ ఎలా వస్తుందో చూస్తానని, కుమారు డిని కూడా భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని ఆమె ఆరోపించారు. అధికారుల కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఆమె దరఖాస్తు తీసుకోకుండా అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు.

**- భౌతిక దాడి పోలీసులకు ఫిర్యాదు..**

దిర్సంపల్లి తండా పంచాయతీ కార్యదర్శి వద్ద సంతకం తీసుకునేందుకు వెళ్లిన సమయంలో దిర్సంపల్లి చౌరస్తా గేటు వద్ద సర్పంచ్ భర్త ధర్మ, సర్పంచ్ మరిది రూప హరి, ఉప సర్పంచ్ సోమ్లా నాయక్ తదితరులు తమపై దాడి చేసి, బూతులు తిట్టారని బాధితురాలు తెలిపారు. అనంతరం వారిపైనే దోమ పోలీస్ స్టేషన్‌లో తప్పుడు ఫిర్యాదు చేశారని, తాము కూడా వారిపై కౌంటర్ ఫిర్యాదు చేశామని వెల్లడించారు. ?తమకు ప్రాణహాని ఉందని, ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని బాధితులు నేనావత్ కమ్లిబాయి, ఆమె కుమారుడు లోకేష్ నాయక్ వేడుకుంటున్నారు.

# మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు.

**- సైబర్ నేరాల పట్ల అప్రమత్తగంగా ఉండాలి..**

**- అవగాహన కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జ్ నర్సింలు**




**పరిగి, సెప్టెంబర్ 2 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** సైబర్ మోసాల పట్ల కార్మికులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కలిగించిన పరిగి షీ టీం ఇంచార్జ్ నర్సింలు, బృందం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, కుల్కచర్ల మండలం సాల్వీడ్ గ్రామంలోని జడ్.పి. హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, గంజాయి, డ్రగ్స్, వంటి మాదకద్రవ్యాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, డ్రంక్ అండ్ డ్రైవ్, వంటి అంశాలపై షీ టీం కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షీ టిం అధికారులు మాట్లాడుతూ.. విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణే ధ్యేయంగా సర్కారు వేర్వేరుగా షీటీం, భరోసా వ్యవస్థను అందుబాటు లోకి తీసుకువచ్చింది. ఈ రెండింటి విధానాలు వేరైనా ఆడపడుచులకు భద్రత, న్యాయం, వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని అందిస్తున్నాయి. ఆకతాయిల ఆగడాలు, వారి వికృత చేష్టలతో బాధపడుతున్నామని విద్యార్థినులు, యువతులు, మహిళలు ఫిర్యాదు చేస్తే షీటీం బృందాలు మఫ్టీలో రంగంలోకి దిగుతాయి. నిఘా పెట్టి ఆకతాయిలను వలపన్ని పట్టుకుంటారన్నారు. ప్రాంతం,టైమ్? ఇవన్నీ ఫిర్యాదులో తెలియజేస్తే పోలీసులే అన్నీ చూసుకుంటారు. ఆకతాయిల నుంచి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా చర్యలు చేపడతమని ఆయన తెలిపారు.

**- బాల్య వివాహాలు నేరం**

చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. లైంగిక సంపర్కంతో బాటు, గర్భవతులు కావడం, హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధిరావడానికి అవకాశం ఎక్కువ ఉంది. ఈ బాలికలకు హోదా శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేధింపులకు గురవుతారు. బాల్య వివాహాలతో చదువు ఆగిపోవడం, వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది. లేత వయస్సులో ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి

**- మత్తు పదార్థాలు హానికరం**

మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేస్తుంది. జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. క్షణికవేశంలో చేసిన పొరపాట్లకు జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవాటుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ–అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు, విక్రయాలను చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం, సభ్యులు సావిత్రి, శోభా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిగిలో పడగవిప్పిన మెడికల్ మాఫియా.

- నిద్రమత్తులో డ్రగ్ ఇన్‌స్పెక్టర్..
- ప్రాణాలతో చెలగాటమాడుతున్న అక్రమ దందా..
- అర్హత లేని బోగస్ ఫార్మాసిస్టులు.. మైనర్ పిల్లలతో మందుల విక్రయాలు
- డ్రగ్స్ చట్టాలను తుంగలో తొక్కుతున్న అక్రమార్కులు..
- తనిఖీలు గాలికి వదిలేసిన అధికారులు
- జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మౌనం వెనుక మర్మమేంటి?



**పరిగి, సెప్టెంబర్ 2 (తెలంగాణ డైలీ న్యూస్):** రెచ్చిపోతున్న మెడికల్ మాఫియా.. డ్రగ్స్ చట్టాలను తుంగలో తొక్కుతున్న అక్రమార్కులు.. నెలవారీ మామూళ్ల మత్తులో అధికా రులు, వైద్య రంగం నిబంధనలకు తిలోదకాలు పలి కారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ కొందరు కేటు గాళ్లు సాగిస్తున్న మెడికల్ మాఫియా దందా తారస్థాయికి చేరిం ది. చట్టాలను అమలు చేయాల్సిన అధికారులే మామూళ్ల మత్తు లో జోగుతుండటంతో, సామాన్య, నిరుపేద ప్రజల ఆరోగ్యంతో యథేచ్ఛగా చెలగాటమాడుతున్నారు. లైసెన్స్ ఒకరిది కాగా, వ్యాపారం మరొకరిదిగా సాగుతున్న ఈ అక్రమ సామ్రాజ్యంపై స్థానికంగా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ?డ్రగ్ అండ్ కాస్మొటిక్స్ యాక్ట్ ప్రకారం ప్రతి మెడికల్ షాపులోనూ అర్హత కలిగిన రిజిస్టర్డ్ ఫార్మాసిస్ట్ నిరంతరం అందుబాటులో ఉండాలి. కానీ, వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో ఈ ప్రాథ మిక నిబంధన పూర్తిగా గాలికి వదిలేశారు. ఉన్నత చదువులు పూర్తి చేసిన ఫార్మాసిస్టుల సర్టిఫికెట్లను కొందరు నెలకు కొంత మొత్తానికి అద్దెకు తీసుకుని కేవలం లైసెన్సులు మాత్రమే పొందుతున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం ఆ అర్హత కలిగిన ఫార్మాసిస్టులు కనుచూపు మేరలో కూడా కనిపించడం లేదు. కనీసం పదవ తరగతి కూడా పూర్తి చేయని వ్యక్తులు, మందుల డోసేజ్, సైడ్ ఎఫెక్ట్స్ ఏమాత్రం అవగాహన లేని వారు నేడు మెడికల్ షాపు కౌంటర్లలో కూర్చుని ఇష్టానుసారంగా మందులు విక్రయిస్తున్నారు.

**- డాక్టర్లు రాసిన మందులు ఒకటైతే వీరు ఇచ్చేవి మరొకటి**

డాక్టర్లు రాసిన ప్రిస్క్రిప్షన్‌లో ఉన్న మందులకు బదులుగా వేరే కంపెనీ మందులను లేదా తప్పుడు మోతాదులను ఇవ్వడం వల్ల అనేక మంది రోగులు తీవ్రమైన దుష్ప్రభావాలకు గురవుతున్నారు. ఇక్కడి మెడికల్ మాఫియా ఏ స్థాయికి దిగజారిందనేదానికి పరిగి పట్టణంలోని ఒక ప్రముఖ మెడికల్ షాపులో జరుగుతున్న తంతే నిదర్శనం. అక్కడ ఏకంగా ఒక మైనర్ బాలుడు కౌంటర్ వెనుక నిలబడి రోగులకు మందులు విక్రయిస్తున్నాడు. ప్రాణాంతకమైన యాంటీబయోటిక్స్, గుండె సంబంధిత ఔషధాలు, హై-డోస్ ఇంజెక్షన్లను సైతం ఆ చిన్నారి ఎలాంటి భయం లేకుండా ఇస్తున్నాడంటే పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. చట్టరీత్యా ఇది తీవ్రమైన నేరమే కాకుండా, పసిపిల్లల భవిష్యత్తుతో, అమాయక రోగుల ప్రాణాలతో యథేచ్ఛగా ఆడుకోవడమే అవుతోంది.

**- అస్సలు డ్రగ్ ఇన్‌స్పెక్టర్' ఉన్నారా..**

మరోవైపు వికారాబాద్ జిల్లా పరిధిలో 'డ్రగ్ ఇన్‌స్పెక్టర్' అనే అధికారినిజంగానే ఉన్నారా లేదా అనే తీవ్రమైన సందేహం పరిగి నియోజకవర్గ ప్రజల్లో వ్యక్తమవుతోంది. నిబంధనల ప్రకారం ప్రతి మెడికల్ షాపును క్రమం తప్పకుండా తనిఖీ చేసి, స్టాక్ రిజిస్టర్లు, ఫార్మాసిస్ట్ సమక్షం, మందుల నాణ్యతను పరిశీలించాల్సిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్ క్షేత్రస్థాయికి వచ్చి నెలలు గడుస్తున్నా ఆచూకీ లేకుండా పోయారు. అధికారుల ఈ స్థాయి నిర్లక్ష్యం వెనుక భారీగా మామూళ్లు చేతులు మారుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నెలానెలా మామూళ్లు అందుతుండటంతోనే అధికారులు కనీసం షాపుల వైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు మండిపడుతున్నారు.

**- ప్రజలు పిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు**

స్థానిక ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నా అధికారులు స్పందించకపోవడం మెడికల్ మాఫియాకు మరింత ప్రోత్సాహాన్నిస్తోంది. ఫార్మాసిస్ట్‌లు లేని లోటును ఆసరాగా చేసుకుని కొన్ని దుకాణాలు ఏకంగా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే నిద్రమాత్రలు, మత్తు ఇచ్చే షెడ్యూల్డ్ డ్రగ్స్‌ను అడ్డగోలుగా విక్రయిస్తూ నవ సమాజాన్ని, ముఖ్యంగా యువతను నాశనం చేస్తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నా యి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, వైద్యారోగ్య శాఖ స్పందించి క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న షాపులపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**తుర్కపల్లి, సెప్టెంబర్ 01**

తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బోరెడ్డి మహిపాల్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోరెడ్డి మహిపాల్ రెడ్డి దంపతులను పట్టు వస్త్రాలు సమర్పించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకులు ఎలగల రాజయ్య, దేవరుప్పల ఐలయ్య, భాస్కర్ నాయక్ ,ఎరుకల వెంకటేష్ గౌడ్, సర్పంచులు సోమల వెంకటేశం, భూక్య రాజారాం నాయక్, మోహన్ బాబు నాయక్, మాజీ ఎంపీపీ లు బోరెడ్డి రాంరెడ్డి, బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం, గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పెండెం రవి, నాయకులు బోరెడ్డి రాంరెడ్డి, రామగోని వెంకటేష్ గౌడ్, , బానోతు వీరన్న నాయక్ ,శివరాత్రి జహంగీర్, దొమ్మాట బాబు, ఉప సర్పంచులు పల్లె నరేష్ గౌడ్, నాగాయపల్లి శివరాములు,, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జహంగీర్ ,సీనియర్ గ్రామీణ వైద్యుడు ఆకుల దేవయ్య, నాయకులు చాడ కరుణాకర్ రెడ్డి, ఏసబోయిన రాజయ్య ,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మండల కేంద్రంలో ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సు



**నర్వ సెప్టెంబర్ 1**

మండల కేంద్రంలో ఎస్ ఆర్ ఐ (స్పెషల్ ఇంటెన్సవ్ కంటిన్యూ సెవెన్ రెవిషన్ ) అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ సదస్సులో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ, ఓటర్ల జాబితా సవరణ, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందిఈ కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ మక్తల్ నియోజకవర్గ ఎస్ ఆర్ ఐ ఇన్‌చార్జులు, జిల్లా నాయకులు నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు శరణప్ప మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ్రా అశోక్ గౌడ్ , అన్ని గ్రామాల బి ఎల్ ఏలు గ్రామ సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కు అర్హులైన ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా కృషి చేయాలని అవగాహన సదస్సు నిర్వహించారు

# ప్రతిపక్షాలపై భౌతిక దాడులే కాంగ్రెస్ పార్టీ నైజం

- బీజేపీ కార్యాలయాలు, నేతల ఇళ్లపై దాడులు అప్రజాస్వామికం
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు.
- కక్షసాధింపు చర్యలకే కాంగ్రెస్ ప్రభుత్వం పరిమితంమా..
- పరిగి భారతీయ జనతా పార్టీ నాయకులు






**పరిగి, సెప్టెంబర్ 2 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోందని పరిగి పట్టణ బీజేపీ అధ్యక్షులు గుండెపల్లి బాలకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై, అలాగే నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ నాయకులు జరిపిన హేయమైన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పరిగి పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓకు ఆయన రాతపూర్వక ఫిర్యాదు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడు తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజాసమ స్యలపై ప్రశ్నిస్తున్న బీజేపీ నాయకులను రాజకీ యంగా ఎదుర్కోలేక, పిరికిపంద చర్యలకు దిగు తున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లో సైద్ధా ంతిక భేదాభిప్రాయాలు ఉండటం సహజమే అయినప్పటికీ, ప్రత్యర్థుల ఇళ్లపైకి గూండాలను పంపి భయభ్రాంతులకు గురిచేయడం కాంగ్రెస్ పార్టీ అరాచక పాలనకు నిదర్శనమని విమర్శించారు.మహిళలని కూడా చూడకుండా కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడటం అత్యంత గర్హనీయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకుల ఇలాంటి అప్రజాస్వామిక చర్యలు సమాజంలో శాంతిభద్ర తలకు తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చడానికే కాంగ్రెస్ నాయకులు ఇలాంటి భౌతిక దాడులకు తెగబడుతున్నారని ఆయన దుయ్యబట్టారు.?ఈ అరాచక ఘటనకు బాధ్యులైన కాంగ్రెస్ పార్టీ మూకలను, అందుకు ప్రేరేపించిన నాయకులను తక్షణమే గుర్తించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని, ప్రతిపక్ష నాయకుల కుటుంబాల భద్రతను కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైతే ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిగి బీజేపీ పట్టణ అధ్యక్షులు గుండెపల్లి బాలకృష్ణారెడ్డితో పాటు ముకుంద నాగేశ్వర్, అనూష బాబ్జి, గుర్రం రాజు, శ్రీనివాస్ రెడ్డి, కోళ్ల నరసింహ, రాజు నాయక్, జాక సురేష్, లక్ష్మి కావలి, రామ్ చందర్, అజయ్ గుప్తా తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టులతో కలిసి టీ తాగిన ఎంపీ.



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 1**

మెదక్ ఎంపీ మాధవేని రఘునందన్‌రావు పర్యటనలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఓ టీ స్టాల్‌లో టీ తాగుతున్న జర్నలిస్టుల వద్దకు ఎంపీ స్వయంగా వెళ్లారు. వారితో కలిసి టీ తాగుతూ పలు విషయాలపై ముచ్చటించారు. స్థానిక పరిస్థితులు, ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై జర్నలిస్టులతో చర్చించారు.

## దోమల నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న సర్పంచ్




**జనగామ/ బచ్చన్నపేట, సెప్టెంబర్ 1 :**

జనగామ జిల్లా బచ్చున్నపేట మండలం కొన్నే గ్రామంలో... అడపా దడపా కురిసిన వర్షాల కారణంగా గ్రామంలో దోమలు ఎక్కువగా ఉన్నాయని గ్రహించిన... గ్రామ సర్పంచ్ కోడూరుస్వర్ణలత శివకుమార్ గౌడ్... వెంటనే దోమల నివారణ చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే కొన్నే గ్రామంలో సిబ్బందితో వీధులు నిర్వర్తిస్తూ... మొత్తం తిరిగి ఫాగింగ్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో నీటి నిలువలు ఉండకూడదని... అలాగే ఇంటి చుట్టు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని... దోమల నివారణకు తమ వంతు బాధ్యతగా దోమతెరలు వాడాలని ప్రజలకు పలు సూచనలు చేశారు.

బుధవారం,
సెప్టెంబర్ 02, 2026

తెలంగాణ దైలి న్యూస్

4


## అక్రమ అరెస్టులను ఖండించాలి: పీకే వెంకన్న



**చిట్యాలసెప్టెంబర్1 :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో శాంతి భద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని బిజెపి చిట్యాల మండల శాఖ అధ్యక్షులు పీకే వెంకన్న అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా కేంద్రంలోని బిజెపి అధ్యక్షులు వర్షిత్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసి ఇంటిని ధ్వంసం చేసి వారి కుటుంబ సభ్యులపై భౌతిక దాడికి పాల్పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ రోజున బిజెపి కార్యకర్తలు నల్గొండకు వెళుతున్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల తోటి ముందస్తు అరెస్టు చేయించడం చాలా విడ్డూరంగా ఉందన్నారు.దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సింది పోయి, పరామర్శించడానికి వెళ్తున్న మమ్మల్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమే అని అన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుండాల నరేష్ గౌడ్,చికిలంమెట్ల అశోక్, కూరెళ్ళ శ్రీను, గంజి గోవర్ధన్ , వైరాల రాహుల్, పిల్లి రవి, పాల శివకుమార్, నీల భాను తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో ఉద్రిక్తత..రాష్ట్ర అధ్యక్షుడు అరెస్టుపై భగ్గుమన్న కమలదళం

- కాంగ్రెస్ ప్రభుత్వం, జిల్లా బీజేపీ అధ్యక్షులు రమేష్ తీవ్ర ఆరోపణలు
- ఎన్టీఆర్ చౌరస్తా వద్ద భారీ ధర్నా... ఉద్రిక్త వాతావరణం

**?వికారాబాద్, సెప్టెంబర్ 2 ( తెలంగాణ డైలి న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఎన్. రామ్‌చందర్‌రావు అక్రమ అరెస్టును నిరసిస్తూ వికారాబాద్ జిల్లా కేంద్రంలో బీజేపీ శ్రేణులు భారీ ఆందోళన చేపట్టాయి. పట్టణంలోని ప్రముఖ ఎన్టీఆర్ చౌరస్తా వద్ద నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు భారీగా






మోహరించడంతో తీవ్ర తోపులాట జరిగింది. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య విలువలకు పాతరేశారని మండిపడ్డారు. పోలీసులను అడ్డంపెట్టుకుని రాష్ట్ర నాయకులను అక్రమంగా అరెస్టు చేయిస్తూ నియంతృత్వ పాలన సాగిస్తున్నారని విమర్శించారు.?కాంగ్రెస్ నాయకులు, వారి పార్టీ గుండాలు రాష్ట్రంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అరాచకాలకు పాల్పడుతున్నారని రమేష్ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీజేపీ నాయకుల గొంతుకను నొక్కివేయాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును కూడా ఈ ప్రభుత్వం కాలరాస్తోందని ధ్వజమెత్తారు. అక్రమ అరెస్టులతో బీజేపీ పోరాటాలను, ఉద్యమాలను ఎప్పటికీ ఆపలేరని స్పష్టం చేశారు. వెంటనే రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామ్‌చందర్‌రావును బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.?ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ముఖ్య నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ తీరుపై తమ నిరసనను వ్యక్తం చేశారు.

## అష్టాదశ శక్తిపీఠంలో ఘనంగా కుంకుమ పూజ.

**భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు.. పాల్గొన్న ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు.**





**దౌల్తాబాద్ సెప్టెంబర్ 1**
సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో కొండపాక మండల కేంద్రంలోని అష్టాదశ శక్తిపీఠం ఆలయంలో కుంకుమ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో కళకళలాడింది.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుంకుమార్చన సమర్పించారు. మహిళలు మంగళహారతులు ఇచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తులకు ఆధ్యాత్మికత, సంప్రదాయాలపై అవగాహన కల్పించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షురాలు పబ్బ మాధవి, దౌల్తాబాద్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పబ్బా అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ప్రతినిధులు, సంఘం నాయకులు, మహిళలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ పాలనపై విసిగిపోయిన ప్రజలు

- కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలపై నిరసనలు.
- కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి..
- పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి,సెప్టెంబర్ ( తెలంగాణ డైలి న్యూస్ ) :**
పరిగి నియోజకవర్గంలో ప్రజల పక్షాన పోరాడేందుకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధమైంది. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, సెప్టెంబర్ 2 నుంచి కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలు, ఆరు గ్యారెంటీలు, నాలుగు వందల ఇరవై హామీల అమలు తీరును నిరసిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ?ఈ నేపథ్యంలో, రేపటి నుంచి జరిగే నిరసన కార్యక్రమాలపై చర్చించేందుకు పరిగిలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో సమావేశమైన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వారికి తగు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు విసిగిపోయారని, మళ్లీ కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై రేపటి నుంచి చేపట్టే నిరసన కార్యక్రమాలను పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ వ్యాప్త ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధే లక్ష్యం

**- ఎంపీ రఘునందన్ రావు**



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 1**
దౌల్తాబాద్ మండల పరిధిలోని మహమ్మద్‌షాపూర్, కోనాపూర్, ముబారాస్‌పూర్ గ్రామాల్లో ఉపాధిహామీ పథకం నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాల్లో సుమారు రూ.50 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు స్థానికులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. మహమ్మద్‌షాపూర్, కోనాపూర్, ముబారాస్‌పూర్ గ్రామాల్లో మంజూరైన నిధులతో చేపట్టే పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. అభివృద్ధి పనుల విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామాల అభివృద్ధికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు గంధం ముత్యాలు, అందె రుక్మిణీ రాజిరెడ్డి, కానుగుల విజయస్వామి, మండల అధ్యక్షుడు దేవుడి లావణ్య నర్సింహారెడ్డి,సీనియర్ నాయకులు భూపాల్‌రెడ్డి, రామస్వామిగౌడ్,కిషన్, ముత్యాల శ్రీనివాస్, తిప్పగొని సత్యనారాయణ, సురేందర్‌రెడ్డి,బొట్కా లక్ష్మణ్, ఆది మహేష్, కుర్మ గణేష్, తుమ్మల గణేష్,రమేష్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, బీజేపీ నాయకులు,ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏకపక్ష తీరుపై తిరగబడ్డ బీఆర్ఎస్, బీజేపీ సర్పంచులు

- ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై ..
- అధికార మదంతో ఒంటెద్దు పోకడలు
- పరిగి మండలంలో రసభసగా మారిన జనరల్ బాడీ సమావేశం..





**పరిగి, సెప్టెంబర్ 2 ( తెలంగాణ డైలి న్యూస్ ) :**
పరిగి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశం తీవ్ర ఉద్రిక్తతల నడుమ రసభసగా మారింది. స్థానిక ఎమ్మెల్యే ఏకపక్ష పోకడలు, ప్రభుత్వ పథకాల అమలులో పక్షపాత ధోరణి, అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ సర్పంచులు అధికారుల సమక్షంలోనే నిలదీశారు. అధికార పార్టీ అడ్డగోలు నిర్ణయాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ ?సమావేశంలో ప్రధానంగా ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు ఇళ్ల కేటాయింపులపై పెద్ద ఎత్తున నిరసన వెల్లువెత్తింది. ఇందిరమ్మ కమిటీల పేరుతో స్థానిక సర్పంచులను పూర్తిగా విస్మరించి, కాంగ్రెస్ నాయకులు అంతా తానై వ్యవహరిస్తున్నారని సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజమైన నిరుపేద అర్హులను పక్కనబెట్టి, కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇళ్లు కట్టబెడుతు న్నారని ఆరోపించారు. సర్పంచులు లేవనెత్తిన ఈ కీలకమైన ప్రశ్నకు ఎమ్మెల్యే స్పందిస్తూ.. అందరికీ ఇళ్లు ఇస్తామంటూ మాట దాటవేయడంపై సర్పంచులు తీవ్ర అసంతృప్తి వెళ్లగక్కారు.

**- ప్రతిపక్ష సర్పంచులపై ఎమ్మెల్యే వివక్ష**
ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని సర్పంచులు మండిపడ్డారు. గ్రామాల్లో ఏ కార్యక్రమం జరిగినా స్థానిక సర్పంచ్‌కు కనీస సమాచారం ఇవ్వకుండా, కేవలం కాంగ్రెస్ నాయకులకు మాత్రమే తెలిపి హడావుడి చేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన సర్పంచుల పట్ల ఎమ్మెల్యే, అధికారులు పూచీకత్తు లేకుండా వ్యవహరిస్తూ వివక్ష చూపుతున్నారంటూ జిల్లా అధికారుల ముందే ప్రశ్నల వర్షం కురిపించారు.

**-గంటల తరబడి నిరీక్షణ.. అధికారుల తీరుపై మండిపాటు**
నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన జనరల్ బాడీ సమావేశం, ఏకంగా మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కావడంపై సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం 10 గంటలకే మండలంలోని వివిధ గ్రామాల నుంచి సర్పంచులు మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే రాక కోసం సుమారు నాలుగు గంటల పాటు కార్యాలయంలోనే పడిగాపులు కాయాల్సి రావడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎమ్మెల్యే తన ఇష్టానుసారంగా ఎప్పుడొస్తే అప్పుడే సమావేశాలు నిర్వహిస్తారా అని, దీనికి వంతపాడుతున్న అధికారులపరిగి మండలంలో కాంగ్రెస్ పార్టీ అధికార మదంతో ఒంటెద్దు పోకడలు పోతోం దని, స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడుస్తున్నారని సర్పంచులు తీవ్ర ఆరోపణలు చేశారు.ఈ ఆందోళనలో ఎమ్మెల్యే తీరును తీవ్రంగా వ్యతిరేకించి, సమస్యలపై గళం విప్పిన వారిలో వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, మాదారం గ్రామ సర్పంచ్ బోయిని రాములు, పరిగి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మాణిక్యం, ఖుదావంద్‌పూర్ సర్పంచ్ మోడె యాదయ్య, లక్ష్మీదేవిపల్లి సర్పంచ్ హనుమయ్య, నారాయణపూర్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, రూప్‌ఖాన్ పేట్ సర్పంచ్ అంజిలమ్మ రాంచందర్ , సయ్యద్ పల్లి గ్రామ సర్పంచ్ పల్లెమోని మంజుల, రంగాపూర్ సర్పంచ్ అశోక్, రాఘవపూర్ గ్రామ సర్పంచ్ స్రవంతి, పలు గ్రామాల సర్పంచులు, పాల్గొన్నారు.

# ఇదెక్కడి విడ్డూరం 'సర్' : గత ఎన్నికల్లో పోలైన ఓట్ల కంటే - ఇప్పుడు తొలగించినవే ఎక్కువ

హైదరాబాద్ :రాష్ట్రంలో చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా రూపొందించిన ఓటర్ల తొలగింపు జాబితాలోని గణాంకాలను నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే ఆసక్తికరమైన విషయాలు వెల్లడవుతున్నాయి. హైదరాబాద్ మహానగర పరిధిలో ప్రధా నంగా మలక్‌పేట, యాకుత్‌పురా నియోజకవర్గాల్లో తొలగింపునకు గుర్తించిన (అనర్హులు గా భావించిన) వ్యక్తుల సంఖ్య 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వాస్తవంగా నమోదైన ఓట్ల సంఖ్య కంటే ఎక్కువగా ఉంది. గ్రేటర్ పరిధిలోని 15 నియోజకవర్గాల్లో చివరి అసెంబ్లీ ఎన్నికల సమయంలో 21,72,111 ఓట్లు పోల్ కాగా, ముసాయిదా తొలగింపు జాబితాలో 19,41,444 మంది వ్యక్తుల పేర్లను చేర్చారు. మలక్‌పేటలో ఇదీ పరిస్థితి : 2026 జూన్? నాటికి మలక్?పేటలో మొత్తం 3,30,191 మంది ఓటర్లు ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 1,31,354 ఓట్లు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో 1,35,807 ఓట్లు నమోదైనప్పటికీ ఎన్నికల సంఘం ఇప్పుడు ఈ నియోజకవర్గానికి సంబంధించి ఏకంగా 1,47,799 పేర్లను తొలగింపు జాబితాలో చేర్చింది. అంటే



సుమారు 44.76 శాతం మంది ఓటర్ల పేర్లు ఈ కేటగిరీలోకి చేరాయి. యాకుత్?పురాలో గమనిస్తే : 3,74,948 మంది నమోదిత ఓటర్లు ఉన్న యాకుత్‌పురా నియోజకవర్గంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. అక్కడ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 1,39,990 ఓట్లు, పార్లమెంట్ శాసన నియోజకవర్గ ఎన్నికల్లో 1,56,341 ఓట్లు పోలైనప్పటికీ 1,54,982 మంది ఓటర్ల పేర్లను తొలగింపు జాబితాలో చేర్చారు. ఈ రెండు నియోజకవర్గాల్లోనూ ప్రతి పది మంది ఓటర్లలో నలుగురి కంటే ఎక్కువ మంది పేర్లు తొలగింపు జాబితాలో ఉండటం గమనార్హం. ఓటింగ్ శాతంపై ప్రభావం చూపొచ్చు : గత ఎన్నికల్లో పోలైన ఓట్ల సంఖ్య కంటే అధికంగా ఆయా నియోజకవర్గాల్లో అందుబాటులో లేనివారు, వేరే ప్రాంతాల్లో నివాసం ఉంటున్నవారు, మరణించిన లేదా ఆచూకీ లేని ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లయితే, ఇది గత ఎన్నికల్లో నమోదైన ఓటర్ల సంఖ్యతో పోల్చితే ఓటింగ్ శాతంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. సాధారణంగా తక్కువ ఓటింగ్ శాతం నమోదయ్యే హైదరాబాద్ నియోజకవర్గాల్లోనే సర్? ద్వారా ఇలా పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లను తొలగింపులు కనిపిస్తున్నాయి. 2023లో తక్కువ పోలింగ్ నమోదైన నియోజకవర్గాల జాబితాలో మలక్‌పేట్, యాకుత్‌పురా కూడా ఉన్నాయి. పేర్లు తొలగిపోయినట్లు తేల్చడం సరికాదు : తొలగింపు ముసాయిదా జాబితాను సిద్ధం చేసేందుకు పోలింగ్ బూత్ స్థాయి అధికారులు(బీఎల్వోలు) గైర్హాజరైన, నివాసం మార్చుకున్న లేదా మరణించిన ఓటర్లకు సంబంధించిన వాదనలు, అభ్యంతరాలను సేకరించడానికి ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేస్తున్నారు. అదే సమయంలో అధికారిక నోటీసులను కూడా జారీ చేస్తున్నారు. తొలగింపు ముసాయిదా జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరినీ తుది ఓటర్ల జాబితా నుంచి శాశ్వతంగా తొలగిపోయినట్లు ఇప్పుడే తేల్చడం తొందరపాటు అవుతుందని రాజకీయ నాయకులు వాదిస్తున్నారు. అయితే మలక్‌పేట్, యాకుత్‌పురాలో గత రెండు ఎన్నికల్లో పోలైన ఓట్ల కంటే తొలగింపు జాబితాలోని పేర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం తీవ్రంగా పరిశీలించాల్సిన విషయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెబుతున్నారు.

# ఎంపీ ల్యాడ్స్ నిధులపై అసత్య ప్రచారం చేయొద్దు



కరీంనగర్: ఎంపీ ల్యాడ్స్ నిధుల వినియోగంపై ఎంపవర్డ్ ఇండియన్ సంస్థ విడుదల చేసిన నివేదికపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా కేటాయిస్తున్న ఎంపీ ల్యాడ్స్ నిధులను వినియోగించుకోవడంలో పార్లమెంట్ సభ్యులు పూర్తిగా వెనుకబడ్డారన్న ఆ సంస్థ నివేదిక సత్యదూరమని బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఎంపీ ల్యాడ్స్ కింద పంపిన ప్రతిపాదనలకు సంబంధించి పనుల పురోగతి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ఎంపీలపై అభాండాలు వేయడం సరికాదని పేర్కొన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంపీ ల్యాడ్స్ కింద రూ.17.50 కోట్లు కేటాయించగా.. అందులో ఇప్పటికే రూ.16.47 కోట్లు వినియోగించామని ఆయన స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన వివరాలను గణాంకాలతో సహా బండి సంజయ్ మీడియాకు వివరించారు.'కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి గత మూడేళ్లలో కమ్యూనిటీ హాళ్లు, బోర్‌వెల్స్, హైమాస్ట్ లైట్లు, సీసీ రోడ్ల నిర్మాణాల కోసం స్థానిక ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు 627 ప్రతిపాదనలు కలెక్టర్‌కు పంపాం. ఇందులో కరీంనగర్ జిల్లా నుంచి 313, హన్మకొండ నుంచి 39, జగిత్యాల నుంచి 45, రాజన్న సిరిసిల్ల నుంచి 151, సిద్దిపేట నుంచి 79 పనులకు సంబంధించిన ప్రతిపాదనలున్నాయి. వీటిలో 82.29 శాతం పనులకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆమోదం తెలిపారు. మిగిలిన పనుల మంజూరు అంశం ప్రాసెస్‌లో ఉంది. మొత్తంగా కేంద్రం కేటాయించిన రూ.17.5 కోట్లలో 94.1 శాతం మేరకు అంటే రూ.16.47 కోట్ల నిధులకు సంబంధించిన పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి' అని కేంద్ర మంత్రి వివరించారు. ఇందులో 16వ లోక్‌సభ సభ్యుడిగా కొనసాగిన బోయినపల్లి వినోద్ కుమార్ తన ఐదేళ్ల కాలంలో వినియోగించని రూ.2.5 కోట్లను సైతం తాను ఖర్చు చేసినట్లు బండి సంజయ్ తెలిపారు.

# సెక్షన్ 30 రైతు సదస్సు మీద ఏ బేసిస్ మీద పెడుతారు



హైదరాబాద్ : డీజీపీ సీవీ ఆనంద్ ఒక సెంచరీ కొట్టినందుకు చాలా సంతోషం.. రేవంత్ రెడ్డి అక్రమ ఆదేశాలు అమలు చేయడంలో కూడా డీజీపీ డబుల్ సెంచరీ కొట్టేలాగా ఉన్నారని బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 3వ తారీఖున బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మిర్యాలగూడలో రైతు సదస్సు పెట్టాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ నల్లమోతు భాస్కర్ రావు దరఖాస్తు చేస్తే వెంటనే డీఎస్పీ వెంటనే అనుమతి తిరస్కరించిన్నారు.మీరు గతంలో సరూర్ నగర్ స్టేడియంలో జరిగిన యువ సంగ్రామ సదస్సులో ట్రాఫిక్‌గా అంతరాయం కలగకుండా చూసుకుంటాము అని చెప్పిన తర్వాత కూడా మేమే వాలంటీర్లను పెట్టుకుని ట్రాఫిక్‌ను మేమే మేనేజ్ చేసుకుంటామని చెప్పాం.. గత నెలలో బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సు కోసం పర్మిషన్ నిరాకరిస్తే హైకోర్టుకి వెళ్లి అనుమతి తెచ్చుకున్నాం. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో, పండగల ఊరేగింపు సమయంలో పెట్టాల్సిన సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ పెడుతారు. అలాంటి సెక్షన్ 30 కేటీఆర్ రైతు సదస్సు మీద ఏ బేసిస్ మీద పెడుతారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.ఈ రాష్ట్రంలో డిసెంబర్ 7, 2023 నుండి అప్రకటిత కర్ఫ్యూ అమలు చేస్తున్నారు. మొన్న కూడా హరీశ్ రావు పాలిటెక్నిక్ విద్యార్థులతో మాట్లాడుతాను అంటే హౌస్ అరెస్ట్ చేశారని ఫైర్ అయ్యారు. మా నాయకులను పెళ్లికి, ఆసుపత్రికి, చివరికి చావుల దగ్గరికి కూడా పోనివడం లేదని మండిపడ్డారు.

# రహమత్ బేగ్‌పై అసదుద్దీన్ ఒవైసీ ఆగ్రహం - నేడో, రేపో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా

హైదరాబాద్ :వివాదాల్లో చిక్కుకున్న మజ్లిస్ పార్టీ బహిష్కృత నేత మీర్జా రహమత్ బేగ్ తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయనున్నారు. మంగళవారం లేదా బుధవారం తన రాజీనామా లెటర్?ను శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి సమర్పించనున్నట్లు తెలుస్తోంది. ఏఐఎంఐఎం పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించినందుకు పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ రహమత్ బేగ్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సుమాచారం. తక్షణం రాజీనామా చేయడంతో పాటు పార్టీకి సంబంధించిన పలు రికార్డులు, ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులకు ఆయన రాసిన లేఖలన్నింటినీ దారుస్సలాంలోని కేంద్ర కార్యాలయంలో ఇవ్వాలంటూ ఆదేశించారు. పార్టీ నాయకుల నుంచి ఈ సమాచారాన్ని అందుకున్న బేగ్ రాజీనామా చేస్తానంటూ వారికి స్పష్టంగా చెప్పినట్టు తెలిసింది.కార్యకర్తల ఫిర్యాదులతో పార్టీ సభ్యత్వం : మీర్జా రహమత్ బేగ్ ఎమ్మెల్సీ పదవి రాజీనామాకు సిద్ధమవడం వెనుక పలు నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆగస్టు 26న కుటుంబ సభ్యులతో ఉమ్రా యాత్రకు వెళ్లిన రహమత్?ను పార్టీ నాయకులు ఆగస్టు 27న హైదరాబాద్?కు రప్పించారు. కొందరు నాయకులు శుక్రవారం



బేగ్‌ను కలిసి పార్టీ నుంచి బహిష్కరిస్తున్నామంటూ ఆయనకు పూర్తిగా చెప్పారు. రాజీనామా సమర్పించాలని పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదేశించారంటూ ఆయనకు వివరించారు. బహిష్కరణ, రాజీనామాల అంశాల తెరవెనుక గోల్కొండ ప్రాంతంలో నివసిస్తున్న ఒక మహిళతో బేగ్ అత్యంత సన్నిహితంగా మెలుగుతున్నారని కొంతకాలంగా పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఎంఐఎం పార్టీ కార్యకర్తలు అధిష్ఠానానికి పెద్ద ఎత్తున ఫిర్యాదులు కూడా చేశారు.కమీషన్ల రూపంలోనూ డబ్బులు : ఈ క్రమంలోనే బేగ్? ఉన్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో బహిర్గతమైంది. మరోవైపు పార్టీ కోసం అని చెప్పి రాజేంద్రనగర్‌లో, విదేశాల్లో ఉంటున్న మజ్లిస్ అభిమానుల నుంచి డబ్బులు వసూలు చేశారని మజ్లిస్ ముఖ్య కార్యాలయానికి ఫిర్యాదులు వెళ్లాయి. దీంతోపాటు పలు కాలనీల్లో అభివృద్ధి పనులు చేయిస్తానంటూ, కాంట్రాక్టులు ఇప్పిస్తానంటూ కొందరి నుంచి ముందే కమీషన్ల రూపంలోనూ డబ్బులు తీసుకున్నారని కార్యకర్తలు కొన్ని ఆధారాలు ఇచ్చినట్టు తెలిసింది. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న పార్టీ నేతలు బేగ్‌పై వేటు వేయాలంటూ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని కోరారు. పై అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకుని స్పందించిన ఓవైసీ బేగ్‌ను పార్టీ నుంచి బహిష్కరించాలని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయించాలంటూ ఎంఐఎం నాయకులకు సూచించారు.మజ్లిస్ మాజీ ఎమ్మెల్యే పాషా ఖాద్రీ వద్ద డ్రైవర్‌గా పనిచేసిన రహమత్ బేగ్ అనంతర కాలంలో పార్టీ కార్యకర్తగా, పెద్ద నాయకుడిగా ఎదిగారు. ఎదిగే క్రమంలో ఇతర పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులతో కొంత దురుసుగా ప్రవర్తించే వారని, అనేక వివాదాల్లో తలదూర్చే వారని పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. పాతబస్తీ సహా నగరంలో ఎక్కడ గొడవ జరిగినా క్షణాల్లో తన అనుచరగణంతో అక్కడకు చేరుకుని హల్‌చల్ సృష్టించడం ఆయనకు అలవాటేనని సొంత పార్టీ కార్యకర్తలే చెబుతున్నారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో బిగ్ రిలీఫ్

హైదరాబాద్ : హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఆయనను హైడ్రా కమిషనర్ స్థానం నుంచి తప్పించాలంటూ సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను డివిజన్ బెంచ్ తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి చెందిన భూమిలో హైడ్రా జోక్యం చేసుకోవద్దని ఆదేశిస్తూ తదుపరి విచారణను హైకోర్టు నవంబర్ 3వ తేదీకి వాయిదా వేసింది. శాంతాశ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటీషన్‌పై విచారణ చేపట్టిన సింగిల్ బెంచ్ రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్ స్థానం నుంచి తప్పించి ఆయన స్థానంలో మరొకరిని నియమించాలని సీఎస్‌కు సూచిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ రంగనాథ్ అప్పీలు దాఖలు చేశారు.హైడ్రా నిబంధనల మేరకే నడుచుకుంటోంది : రంగనాథ్ తరఫున




హిమాచల్?ప్రదేశ్ హైకోర్టు మాజీ సీజే జస్టిస్ రాజీవ్ శక్దర్ వాదనలు వినిపించారు. హైడ్రా నిబంధనల మేరకే నడుచుకుందని వాదించారు. కోర్టు ధిక్కరణ పిటిషన్?పై విచారణ నిర్వహించి స్వల్ప వ్యవధిలోనే సింగిల్ బెంచ్ ఇలాంటి ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. శాంతా శ్రీరామ్ కన్ స్ట్రక్షన్ కంపెనీ అనుభవిస్తున్న భూమి విషయంలో వివాదం ఉందన్నారు. ప్రభుత్వ భూములు కాపాడటానికే హైడ్రా ఏర్పాటైందని, అతి పురాతనమైన, చారిత్రక నేపథ్యం ఉన్న కొండ రాళ్లను తొలగిస్తున్నా రన్న ఫిర్యాదు మేరకు హైడ్రా అధికారులు అక్కడికి వెళ్లారన్నారు. ఈ భూమికి సంబంధించి ప్రస్తుతం సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశామని రంగనాథ్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆ భూమి వద్దకు వెళితే అరెస్ట్ చేయాలంటూ ఆర్మీ బ్రిగేడియర్‌కు లేఖ రాయాలని రిజిస్ట్రీ జనరల్?ను సింగిల్ బెంచ్ ఆదేశించారని, ఈ ఉత్తర్వులు అసంబద్ధంగా ఉన్నాయని కోర్టులో వాదనలు వినిపించారు. ప్రభుత్వ భూమి అని హైడ్రా ఎలా నిర్ధారిస్తుంది : ఆ భూమి వివాదాస్పదంగా ఉన్నప్పుడు, హైడ్రా అధికారులు ఎందుకు కూల్చివేశారని రంగనాథ్ తరఫు న్యాయవాదిని హైకోర్టు ప్రశ్నించింది. ఎవరైనా చట్టప్రకారం నడుచుకోవాల్సి ఉంటుంది కదా అని హైకోర్టు ప్రశ్నించింది. ఆ భూమి శాంతాశ్రీరామ్ కన్ స్ట్రక్షన్ కంపెనీకి చెందుతుందని కోర్టు ఉత్తర్వులున్నప్పుడు, ప్రభుత్వ భూమి అని హైడ్రా ఎలా నిర్ధారిస్తుందని హైకోర్టు ప్రశ్నించింది. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ హైడ్రా వ్యవహరించిందని, పోలీసులను వెంట పెట్టుకొని శాంతా శ్రీరామ్ కన్ స్ట్రక్షన్ కంపెనీలో ఉన్న నిర్మాణాలను తొలగించిం దన్నారు. జియో సెన్సింగ్ సర్వే ప్రకారం ఆ భూమి ప్రభుత్వానిదేనని రంగనాథ్ తరఫు న్యాయవాది వాదించారు. కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై విచారణ చేపట్టి హైకోర్టు గతంలో ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

## రాయదుర్గంలో హిట్ అండ్ రన్ కేసు.. ఆర్ట్ డైరెక్టర్ కుమారుడి అరెస్ట్



హైదరాబాద్, సెప్టెంబర్ 1: రాయదుర్గంలో హిట్ అండ్ రన్ కేసు నమోదైంది. హిట్ అండ్ రన్ కేసులో ఒకరు మృతిచెందగా.. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదానికి సంబంధించి ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయి కుమారుడు సందీప్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఓఆర్ఆర్ రోటరీ నుంచి ఖాజాగూడ గ్రామం వైపు వెళ్లే ప్రధాన రహదారిపై ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నడుచుకుంటూ వెళ్తున్న నందులాలను ఇన్నోవా కార్ బలంగా ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలపాలైన వ్యక్తిని విద్యార్థి జైద్‌షా కద్రీ ఆస్పత్రికి తీసుకెళుతుండా మరో ప్రమాదం జరిగింది.గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తీసుకెళ్తున్న విద్యార్థిని మరో కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో నందులాల అక్కడికక్కడే మృతిచెందగా.. విద్యార్థి జైద్‌షా కద్రీకి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన తర్వాత కారు యాజమాని వాహనాన్ని ఆపకుండా అక్కడి నుంచి వెళ్లిపోయాడు. వెంటనే అక్కడకు చేరుకున్న స్థానికులు.. విద్యార్థిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు.. కార్ యజమానిని గుర్తించారు. ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయి కుమారుడు సందీప్.. కారు నడిపి ఒకరి మృతికి కారణమైనట్లు విచారణలో తేలింది. దీంతో కారును సీజ్ చేసిన పోలీసులు.. సందీప్‌ను అదుపులోకి తీసుకున్నారు.

# 6 గ్యారంటీలను 1000 రోజులైనా అమలు చేయని అసమర్థుడు రేవంత్ రెడ్డి



హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మా కేసీఆర్‌పై వ్యక్తిగత దూషణలకు పాల్పడటం మొదటిసారి కాదు.. పదే పదే తను సమాధానం చెప్పాల్సిన టైం వచ్చినప్పుడు ఈ రకంగా డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడటం వారికి అలవాటుగా మారిపోయింది. రేవంత్ రెడ్డి 1000 రోజుల పాలన దగా పాలన వెయ్యి నాలుకల పాలనగా మారిందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆరోపించారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియాసమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎందుకంటే నిన్న మాట్లాడిన మాట ఈ రోజుండదు.. నేడు మాట్లాడిన మాట రేపుండదు.. ఏరకంగానైతే తన అవినీతి, అబద్దాల పునాదులపై ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నడో.. ఇది ఎప్పుడు కూలిపోతుందో..? ఎప్పుడు ప్రజలు ప్రశ్నిస్తరో అని భయంతో ప్రజలకు కొత్త కొత్త అబద్ధాలు చెబుతూ ప్రజలను మొదటి నుంచి అయోమయానికి గురి చేస్తూనే ఉన్నడని మండిపడ్డారు.అధికారంలోకి రాగానే 100 రోజుల్లో అమలు చేస్తానన్న 6 గ్యారంటీలను వెయ్యి రోజులైనా అమలు చేయని అసమర్థుడు ఈ రేవంత్ రెడ్డి అని చెప్పక తప్పదన్నారు. 6 గ్యారంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలు.. మసిపూసి మారెడు కాయ చేసి దొడ్డిదారిన అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి.ఈ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ప్రజల్లోకి వెళ్లబోతుందని తెలియడంతో.. వెంటనే సీఎం కార్యాలయంలో అన్ని భోగస్ మాటలు, అంకెలతో ప్రగతి సాధించామని ప్రకటనలు చేశారు.

# ప్రభుత్వానికి ఊరట - కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై స్టే ఎత్తివేసిన ధర్మాసనం

హైదరాబాద్ :కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. పథకాల అమలుపై సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను సీజే ధర్మాసనం రద్దు చేసింది. పథకాలపై స్టే విధించడాన్ని సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీలుపై న్యాయస్థా నం విచారణ చేపట్టింది. ఈ పథకాల నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం 2014 సంవత్సరం నుంచి జారీ చేసిన 8 జీవోలను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్‌గోపాల్ వ్యక్తిగత హోదాలో దాఖలు చేసిన పిటిషన్‌లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయలేదు. దీంతో ఈ పథకాల అమలును నిలిపివేస్తూ సింగిల్ జడ్జి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.ప్రజాప్రయోజన వ్యా జ్యం కాదని వాదనలు : అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ 2014 సంవత్సరం నుంచి అమలు అవుతున్న సంక్షేమ పథకాలపై పిటిషన్




దాఖలైందని గుర్తు చేశారు. ఈ పథకాల అమలు పిటిషనర్‌పై ఎలాంటి ప్రభావం చూపడం లేదని అన్నారు. అతని హక్కులకూ భంగం వాటిల్లలేదని, అంతేకాకుండా పథకం లబ్ధిదారు కూడా కాదని తెలిపారు. ఇది ప్రజాప్రయోజన వ్యాజ్యం కాదని పేర్కొన్నా రు.షాదీ ముబారక్ లాంటి పథకాన్ని సుప్రీంకో ర్టు అనుమతించిందని, అలాంటిదే కల్యాణలక్ష్మి పథకమని ఎ.సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఈ పిటిషన్ సింగిల్ జడ్జి వద్ద విచారణార్హం కాదని, ప్రభుత్వ విధాన నిర్ణయాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించే పరిధి ఈ డివిజన్ బెంచ్‌కు ఉందని తెలిపారు. పథకం అమలుపై ఉన్న మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరారు. అడ్వొకేట్ జనరల్ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం స్టేను ఎత్తివేస్తూ ఆదేశాలు జారీ చేసింది.గత నెల 12న స్టే : తెలంగాణలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలును నిలిపివేస్తూ గత నెల 12న హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకాల అమలు కోసం 2014 నుంచి జారీ చేసిన ఎనిమిది ప్రభుత్వ ఉత్తర్వుల (జీవో) అమలుపై కోర్టు స్టే విధించింది. అలాగే వీటి కింద ఎంపికైన లబ్ధిదారులకు ఎటువంటి చెల్లింపులు చేయకూడదని ఆదేశించింది. ఈ పథకాలకు సంబంధించిన జీవోలను సవాలు చేస్తూ న్యాయవాది విజయ్?గోపాల్ వ్యక్తిగత హోదాలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ ఎన్?వీ శ్రవణ్?కుమార్ ఈ అంశంపై విచారణ చేపట్టారు. వాదనల సందర్భంగా ఈ పథకాల అమలు కోసం జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులకు రాజ్యాంగపరమైన చెల్లుబాటు లేదని పిటిషనర్ వాదించారు.

# ఏపీ పోలీసులకు క్రీడల్లో జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంది




**అమరావతి, సెప్టెంబర్ 1 :** ఉమ్మడి ఏపీ విభజన తర్వాత తొలిసారిగా పోలీసు స్పోర్ట్ మీట్ జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వ్యాఖ్యానించారు. పోలీసు ఉద్యోగం చేసేవారు 24 గంటలూ అలర్ట్‌గా ఉండాలని ఆదేశించారు. పోలీసు ఉద్యోగం నిత్యం అనేక సవాళ్లతో కూడుకున్న పని అని తెలిపారు. ఏపీ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌ను డీజీపీ (మంగ ళవారం) ప్రారంభించి, మాట్లాడారు. పోలీసులకు క్రీడల పట్ల కూడా అంత ఆసక్తి కనబరిచే సమయం ఉండదని.. కానీ క్రీడల వల్ల మెంటల్, ఫిజికల్ ఫిట్‌నెస్ వస్తోందని వివరించారు.క్రీడలు ఆడటం ద్వారా ఎన్నో ప్రయోజనాలు..ఇప్పుడు ఇలా అందరూ కలిసి క్రీడల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని డీజీపీ చెప్పారు. ఇక్కడ పోటీల్లో గెలవాలని చాలా కష్టపడతారని, ఆలోచన చేస్తారని అన్నారు. ఇదే విధంగా విధుల్లో కూడా అనేక సవాళ్లను ఎదుర్కొని ఆయా కేసులు ఛేధించేలా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. నిత్యం క్రీడలు ఆడటం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. పోలీసులు వృత్తి రీత్యా ఎంత బిజీగా ఉన్నా... క్రీడల్లో రాణించేలా పాల్గొనాలని సూచించారు.క్రీడల్లో ఏపీకి మరింత గుర్తింపు రావాలి..ఏపీ పోలీసులకు క్రీడల్లో జాతీయ స్థాయిలో గుర్తింపు ఉందని డీజీపీ కొనియాడారు. గతంలో అనేక పతకాలు వచ్చినా, భవిష్యత్తులో రాష్ట్ర పోలీసులు సాధించే విజయాలతో ఏపీకి క్రీడల్లో మరింత గుర్తింపు రావాలని సూచించారు. యువత కూడా చదువు, ఉద్యోగాలతో పాటు క్రీడల్లో రాణించాలని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పిలుపునిచ్చారు.

# విజయవాడ వాసులకు గుడ్‌న్యూస్ టికెట్ రిజర్వ్ చేసుకుంటే ఇంటికే ఆర్టీసీ బస్సు

విజయవాడ ప్రజలకు ఆర్టీసీ యాజమాన్యం అదిరిపోయే సర్ప్రైజ్ ఇచ్చింది. అటోలు మారి, భారీ లగేజీతో ట్రాఫిక్‌లో నలిగిపోతూ బస్టాండ్‌కి వెళ్లే రోజులకు గుడ్ బై చెప్పేయండి. ఎందుకంటే ఇకపై ఏపీఎస్ఆర్టీసీ బస్సే నేరుగా మీ ఇంటి ముందుకు రాబోతోంది! మీ ఫ్రెండ్స్ లేదా ఫ్యామిలీతో కలిసి హ్యాపీగా ట్రిప్ ప్లాన్ చేసుకోండి. బస్ టికెట్స్ బుక్ చేస్తే చాలు మీ డోర్ స్టెప్ వద్దకే లగ్జరీ బస్సు వచ్చి హారన్ కొడుతుంది. అవును, ఏపీఎస్ఆర్టీసీ సరికొత్తగా తెస్తున్న ఈ "హోమ్ పికప్" ప్రయోగం మన విజయవాడ నుంచే స్టార్ట్ అవుతోంది. లగేజీ మోసే తిప్పలు ఇక అస్సలు ఉండవు.ఇంటి వద్దకే బస్సు : టికెట్ రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికుల ఇళ్లకే నేరుగా బస్సును పంపేం దుకు ఏపీఎస్ఆర్టీసీ ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఎన్టీఆర్ జిల్లా ప్రజా రవాణా అధికారి వి. నీలిమ సోమవారం ప్రకటించారు.




ఈ సౌకర్యం ప్రస్తుతం విజయవాడ నగరంలోని ప్రయాణికులకు మాత్రమే అందుబాటులో ఉందని, విజయవా డ–హైదరాబాద్ మార్గంలో దీనిని ప్రయో గాత్మకంగా పరీక్షిస్తున్నారని ఆమె తెలిపారు. ఇంటర్నెట్ లేదా ఆర్టీసీ కౌంటర్ల ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకున్న లేదా బుక్ చేసుకోవాల నుకుంటున్న ఆరుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రయాణికుల బృందాలకు ఈ సదుపాయం కల్పిస్తారు. ఈ సేవను ఎంచుకునే ప్రయాణికులు, వారు బస్సు ఎక్కే ప్రదేశానికి, బస్ స్టాండ్‌కు మధ్య ఉన్న దూరాన్ని బట్టి రుసుము చెల్లించాలి. ఈ సదుపాయాన్ని పొందడానికి, ప్రయాణికులు తమ బస్సు బయలుదేరే నిర్ణీత సమయానికి కనీసం నాలుగు గంటల ముందుగా, ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల మధ్య 73828 25450 లేదా 99592 25450 మొబైల్ నంబర్లను సంప్రదించాలి. హైకోర్టు బస్సు మార్గానికి సంబంధించి: విజయవాడ పీఎన్‌బీఎస్ నుంచి ఉదయం 9:10 గంటలకు ఏపీ హైకోర్టుకు బయలుదేరే బస్సు మార్గాన్ని సీడ్ యాక్సెస్ రోడ్, సీఆర్డీఏ మీదుగా మళ్లిస్తున్నట్లు ఆమె ప్రకటించారు. అదనంగా, సోమవారం నుంచి ఉదయం 9:25 గంటలకు ఉండవల్లి సెంటర్ నుంచి బయలుదేరి, పెనుమాక, మండడం మీదుగా ఏపీ హైకోర్టుకు వెళ్లే ఒక అదనపు ట్రిప్‌ను కూడా ఏర్పాటు చేశారు.

# గవర్నర్ నివాస సముదాయం నిర్మాణానికి ఆర్థికశాఖ అనుమతి రూ. 212.22 కోట్లతో భవనం

రాజధాని నగరం అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. ప్రభుత్వ సముదా యం పరిధిలో 'లోక్ భవన్' నిర్మాణానికి ప్రభు త్వం పరిపాలనాపరమైన ఆమోదం తెలిపింది. ఆర్థిక శాఖ ఇప్పటికే దీని కోసం రూ.212.22 కోట్లు కేటాయించగా, ఇప్పుడు ప్రభుత్వం దీనికి తుది ఆమోదం ఇచ్చింది. రాజధాని ప్రాంతంలో శాశ్వత ప్రభుత్వ భవనాల నిర్మాణాన్ని వేగవ ంతం చేయడమే ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశ్యం. అధికార భవనాలు కూడా నిర్మాణం : రూపొం దనున్న లోక్ భవన్ సముదాయం అత్యాధునిక వసతులతో కూడి ఉంటుంది. ఇందులో గవర్నర్ నివాసం, అసెంబ్లీ దర్బార్ హాల్, కార్యాలయం, రెండు అతిథి గృహాలు వంటి ముఖ్యమైన భవనా లు నిర్మించనున్నారు. అలాగే లోక్ భవన్ అధి కారులు, సహాయక సిబ్బంది కోసం నివాస గృహాలు కూడా ఈ సముదాయంలోనే ఏర్పాటు చేయనున్నారు. వీటిలో 6 అధికారుల నివాసాలు, 10 సీనియర్ సిబ్బంది నివాసాలు, 12 జూనియర్ సిబ్బంది నివాసాలు, 40 సహాయక సిబ్బంది నివాసాలు ఉంటాయి.



సుమారు 144 మంది భద్రతా సిబ్బందికి వసతి కల్పించేలా 20 గదులతో కూడిన బ్యారక్స్ కూడా నిర్మించనున్నారు. ఈ సముదాయం చుట్టూ కాంపౌండ్ వాల్ (చుట్టుగోడ)తో పాటు నాలుగు సెంట్రీ పోస్ట్‌లు, సంబంధిత చెక్–పాయింట్లు ఏర్పాటు చేయనున్నాయి. ఈ మొత్తం సముదాయం ఆర్?సీసీ నిర్మాణ పద్ధతులను ఉపయోగించి, ఆధునిక, అత్యున్నత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించనున్నారు.నిర్ణీత బడ్జెట్ పరిధిలోనే నిర్మాణం : ఈ ప్రాజెక్టుకు నిధులు మంజూరైనప్పటికీ, ఆర్థిక శాఖ కొన్ని షరతులను విధించింది. నిర్మాణ వ్యయం ఏ పరిస్థితుల్లోనూ రూ.212.22 కోట్ల పరిమితిని మించకూడదు. నిర్ణీత బడ్జెట్ పరిధిలోనే నిర్మాణం పూర్తి కావాలి. ఈ మొత్తం కంటే అదనపు ఆర్థిక భారం పడేలా అనుమతించ బోమని ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఈ వ్యయాన్ని సీఆర్‌డీఏ (రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ) పూర్తిగా భరించాలి తన సొంత వనరుల నుంచే అవసరమైన నిధులను సమకూర్చుకోవాలి. ప్రభుత్వం నుంచి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులను కోరవద్దని సూచించింది. సాంకేతిక ఆమోదాలు టెండర్ ప్రక్రియకు సంబంధించిన ఖర్చులన్నీ కూడా ఈ రూ. 212 కోట్ల పరిమితిలోనే ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ పనుల తర్వాత మిగిలే అదనపు నిధులను ఇతర ప్రాజెక్టులకు మళ్లించడానికి వీలుండదు. అంతేకాకుండా ముందస్తు అనుమతి లేకుండా ప్రాజెక్ట్ పరిధిని విస్తరించడం, అదనపు పనులు చేపట్టడం లేదా సవరించిన అంచనాల ద్వారా ఆర్థిక భారాన్ని పెంచడం వంటి చర్యలకు ప్రభుత్వం అనుమతించదని పేర్కొంది. నిర్మాణం పూర్తయిన తర్వాత నిర్వహణ, మరమ్మతులు ఇతర రోజువారీ కార్యకలాపాల ఖర్చులను నేరుగా ప్రభుత్వ నిధుల నుంచి చెల్లించకూడదు. అటు వంటి ఖర్చుల కోసం ప్రభుత్వం నుంచి ప్రత్యేక ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుంది.

# సామాజిక భద్రతలో ఆంధ్రా నం.1.. పెన్షన్లకు రూ.73,594 కోట్ల ఖర్చు



**అమరావతి, సెప్టెంబరు 01:** సామాజిక భద్రత అంశంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నంబర్ వన్‌గా నిలుస్తోందని మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమా మహేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకోసం 21 రకాల పింఛన్లకు రూ.73,594 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందని పేర్కొన్నారు. కృష్ణా జిల్లాలోని గొల్లపూడిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. అభివృద్ధి, సంక్షేమం, జల భద్రత.. ఈ మూడు అంశాలకూ సీఎం చంద్రబాబు నాయుడు సమ ప్రాధాన్యం ఇస్తున్నారని కొనియాడారు.పట్టిసీమ, పురుషోత్తమపట్నం, వెలిగొండ ప్రాజెక్టులతో రాష్ట్రానికి జల భద్రతనిచ్చామని దేవినేని చెప్పారు. ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నా సమగ్ర నిర్వహణతో అన్ని ప్రాంతాలకూ నీటిని అందిస్తున్నామని తెలిపారు. చంద్రబాబు దూరదృష్టితోనే రాష్ట్రంలో నీటి వనరుల సమగ్ర నిర్వహణ సాధ్యమవుతోందని వివరించారు. ఏలేరు రిజర్వాయర్‌కు పునరుజ్జీవం పోసి.. పోలవరం ఎడమ కాలువ ద్వారా విశాఖకు తాగునీరు పిఠాపురం, పాయకరావు పేట ప్రాంతాలకు గోదావరి జలాలు అందిస్తామని భరోసా కల్పించారు.

# గోదావరి తీర గ్రామాలకు మరో రూ.100 కోట్లు మంజూరు చేయించిన పవన్ కల్యాణ్

**అమరావతి, సెప్టెంబర్,1:**



దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు. దేశ అభివృద్ధి గ్రామాల అభివృ ద్ధితోనే సాధ్యమవు తుందన్న గాంధీజీ మాటలను ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్య మంత్రి చేతల్లో చూపిస్తున్నారు. గోదావరి తీర ప్రాంతంలోని గ్రామాలను అభివృ ద్ధి చేయడానికి ఇప్పటికే ఏపీపీ సీబీ ద్వారా రూ.100 కోట్ల నిధు లను మంజూరు చేయించిన పవన్. ఇప్పుడు మరో రూ.100 కోట్ల నిధులను మంజూరు చేయి ంచారు.ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల ను కల్పించనున్నారు. మొత్తం నిధులలో రూ.90 కోట్ల నిధులను పంచాయ తీరాజ్ శాఖ మంజూరు చేయగా, రూ.10 కోట్లను ఆర్‌డబ్ల్యూఎస్ నుంచి మంజూరు చేయించారు. ఈ నిధులను గోదావరి తీర ప్రాంతంలోని ఏడు నియోజకవర్గాల అభివృద్ధికి కేటాయించనున్నారు. మొత్తం రూ.100 కోట్లలో గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి రూ.90 కోట్లను కేటాయించనున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ తెలిపారు. మిగిలిన రూ.10 కోట్లలతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సదుపాయాలను కల్పిస్తామని ఆయన తెలిపారు.

# కర్నూలులో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు.. వైద్య రంగంలో కీలక ముందడుగు


**కర్నూలు, సెప్టెంబర్ 1:** జిల్లాలో తొలిసారిగా లివర్, కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతమయ్యాయని మంత్రి టీజీ భరత్ తెలిపారు. గౌరిగోపాల్ హాస్పిటల్– టీఎక్స్ హాస్పిటల్ సంయుక్తంగా అరుదైన ఘనతను సొంతం చేసుకుందన్నారు. జీవనదాన్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు జరిగాయని తెలిపారు. 67 ఏళ్ల అశోక్‌కు లివర్ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా జరిగిందని, అలాగే 26 ఏళ్ల షేక్ జబీ ఉల్లాకు కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేశారని అన్నారు. అత్యాధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన నిపుణుల వైద్య బృందం సమన్వయంతో శస్త్రచికిత్సలు పూర్తైనట్లు వెల్లడించారు.దాదాపు 20 గంటల పాటు శ్రమించి అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారని మంత్రి తెలిపారు. హైదరాబాద్, ఢిల్లీ, బెంగళూరు వంటి నగరాల్లో మాత్రమే జరిగే ఇలాంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలు ఇప్పుడు కర్నూలులో జరగడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. కర్నూలులో ఈ అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు జరగడం వైద్య రంగంలో కీలక ముందడుగుగా అభివర్ణించారు. రాయలసీమలో ఇలాంటి అత్యాధునిక, క్లిష్టమైన శస్త్రచికిత్సలు అందుబాటులోకి



రావడం ప్రజలకు ఎంతో ప్రయోజనకరమన్నారు.ప్రస్తుతం ఇద్దరు రోగులు ఆరోగ్యంగా ఉన్నారని... వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారని టీజీ భరత్ అన్నారు. అనుభవజ్ఞులైన వైద్యులు, నిపుణులైన వైద్య బృందం కృషి అభినందనీయమన్నారు. గౌరిగోపాల్ హాస్పిటల్, టీఎక్స్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. బ్రెయిన్ డెడ్ పేషెంట్ కుటుంబ సభ్యులు ముందుకొచ్చి అవయవాలు దానం చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. అవయవ దానం ద్వారా మరికొందరికి కొత్త జీవితాన్ని అందించడం గొప్ప మానవతా సేవగా చెప్పుకొచ్చారు. కర్నూలులోనే అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా మంత్రి వెల్లడించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి అత్యాధునిక వైద్య సదుపాయాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కర్నూలు వైద్య రంగంలో ఈ విజయం కొత్త నమ్మకాన్ని, భరోసాను కల్పిస్తుందని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

# పోలవరం నుంచి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు.. చంద్రబాబు చేతుల మీదుగా విడుదల

**అమరావతి, సెప్టెంబర్ 1:** పోలవరం ప్రాజెక్టు ఎడమ కాలువ నుంచి (మంగళవారం) ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు విడుదల కానున్నాయి. పోలవరం ఎడమ కాల్వ ద్వారా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేయనున్నారు. పాయకరావుపేట పేట వద్ద రెగ్యులేటర్ ఆన్ చేసి గోదావరి జలాలకు జల హారతి ఇచ్చి స్వాగతం పలకనున్నారు. నాలుగు జిల్లాల్లోని వివిధ ఆయకట్టు పరిధిలో మొత్తంగా 2,87,320 లక్షల ఎకరాలకు సాగునీరు, 5.23 లక్షల మందికి తాగునీరు అందనుంది. లెఫ్ట్ మెయిన్ కెనాల్ నిర్మాణానికి ఇప్పటి వరకు మొత్తంగా రూ.4,192 కోట్లు ఖర్చు చేశారు. ఏలేరు, పంపా, తాండవ, వరాహ, శారద నదులను దాటుకుంటూ ఎడమ కాల్వ ద్వారా గోదావరి జలాలు ప్రవహించనున్నాయి.తూర్పు కనుమల్ని తొలిచి, క్లిష్టమైన భౌగోళిక ప్రాంతాలను అధిగమిస్తూ పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ నిర్మాణ పనులను జరిగాయి. పోలవరం ఎడమ కాల్వ నిర్మాణంలో భాగంగా వివిధ నదీ ప్రవాహాల వద్ద సైఫన్లు.. అక్విడెక్టుల నిర్మాణం జరిగింది. కొన్ని చోట్ల నదీ ప్రవాహానికి ఎగువన.. ఇంకొన్ని చోట్ల ప్రవాహానికి దిగువ నుంచి పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్‌ను నిర్మించారు. ఏలేరు నది బెడ్ లెవల్‌కు దిగువన గోదావరి జలాలను తరలించేందుకు సైఫన్ నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది. పంపా నది ఎగువ నుంచి



అక్విడక్ట్ నిర్మించి పోలవరం ఎడమ కాల్వ ద్వారా గోదావరి జలాలకు మార్గాన్ని ఇంజినీర్లు సుగమం చేశారు. పంపా నదిపై 30 మీటర్ల లోతు వరకు 312 పైల్స్‌తో పునాదుల వేసి అక్విడెక్ట్‌ను నిర్మించారు.10,634 క్యూసెక్కుల నీటి ప్రవాహ సామర్థ్యాన్ని తట్టుకునేలా తాండవ నదిపై 6 వెంట్లతో 447 మీటర్ల పొడవున అక్విడెక్ట్‌ను నిర్మించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తాళ్లపాలెం భూ వివాదాన్ని పరిష్కరించి మొత్తంగా 472 కుటుంబాలకు పునరావాసం కల్పించారు. ప్రస్తుతం ఎడమ కాల్వ ద్వారా విడుదల చేస్తున్న గోదావరి జలాలతో అనకాపల్లి జిల్లాలో 1.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం చేకూరనుంది. పాయకరావుపేట అక్విడెక్ట్ నుంచి సీఎం విడుదల చేయనున్న జలాలు అనకాపల్లి వద్ద ఏలేరు కాలువతో పాటు జిల్లాలోని 110 చెరువులను నింపేలా కార్యాచరణను రూపొందించారు. పుష్కర ఆయకట్టు పరిధిలో 1.48 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, ఏలేరు ఆయకట్టు కింద 80,700 ఎకరాలను స్థిరీకరించేలా సాగు నీటి సదుపాయాన్ని కల్పించనున్నారు.పంపా ఆయకట్టు పరిధిలో 12 వేల ఎకరాలు, తాండవ, వరహా, మామిడి గెడ్డ పరిధిలో 46,620 ఎకరాలను స్థిరీకరించారు. మొత్తంగా 23.44 టీఎంసీల గోదావరి జలాలతో సాగు, తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు భరోసానిచ్చేలా పోలవరం ఎడమ కాల్వ నిర్మాణం జరిగింది. 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో పోలవరం ఎడమ కాల్వ నిర్మించారు. పోలవరం ఎడమ కాల్వను మరింత విస్తరించి ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అనుసంధానం చేసేలా కూటమి ప్రభుత్వ ప్రణాళికలు రూపొందించింది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో అనుసంధానించి అనకాపల్లి, విశాఖ, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల ఎగువ ప్రాంతాలకు గోదావరి నీరు తరలించేలా ప్రణాళికలు రూపొందించారు. పోలవరం ఎడమ కాల్వ–ఉత్తరాంధ్ర సుజల స్రవంతి అనుసంధానం ద్వారా ఉత్తరాంధ్రలోని 8 లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు అందించే అవకాశం ఉంది.

# విజయసాయిరెడ్డిని సజ్జల కొట్టింది నిజమే

**నెల్లూరు, సెప్టెంబర్ 1 :ద**



మాజీ ఎంపీ విజయసాయిరెడ్డిపై తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి.. విజయసాయిరెడ్డిని కొట్టింది నిజమేనని తెలిపారు. మంగళగిరిలో ప్లీనరీ జరిగేటప్పుడు రెస్ట్ రూమ్‌లో వేదికపై ఎవరితో మాట్లాడి ంచాలనే విషయంపై వీరిద్దరి మధ్య వివాదం తలెత్తి, మాటామాటా పెరిగి కొట్టింది వాస్తవమేనని చెప్పుకొచ్చారు. ఆ విషయం చాలామంది నేతలకు తెలుసునని అన్నారు. విజయసాయికి వైసీపీలో 72 అవమానాలు జరిగాయని చెప్పారు. ఆయన నెల్లూరు లోక్‌సభ నుంచి పోటీ చేసినప్పుడు ఎంత నీచంగా, ఘోరంగా మాట్లాడారో అందరికీ తెలుసునని పేర్కొన్నారు.(మంగళవారం) నెల్లూరులో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పర్య టించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తనకు ఒక్కడికే తెలిసి మరో ఘోర అవమానం జరిగిందని అన్నారు. విజయసాయి తన సొంతూరైన తాళ్లపూడికి వచ్చినప్పుడు, కాకుపల్లి సెంటర్‌లో వంద వాహనాలతో ఘనంగా స్వాగతం పలికారని వెల్లడించారు. దానిపై విజయసాయిని సజ్జల దారుణంగా దూషించారని చెప్పుకొచ్చారు. ఆ మాటలు చెప్పలేని విధంగా ఉన్నాయని అన్నారు.

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.